GSTIN: 36AAACH8272Q2ZW

CIN: L74900TG1999PLC080813

UDAY
HOUSE OF CZ&GEMSTONE JEWELLERY

Date: 22.02.2023

To,
The General Manager,
Department of Corporate Services,
BSE Limited,
25th Floor, Phiroze Jeejeebhoy Towers,
Dalal Street, Fort, Mumbai – 400001

<u>Re:</u> Corrigendum to Newspaper Publication of Financial Results for the quarter and nine months ended 31st December, 2022.

Ref: Scrip Code: 539518 | INE551B01012

Dear Sir/ Madam,

In continuation of our intimation dated [illegible]th February, 2023 we would like to inform you regarding typographical error that we erroneously mentioned in the newspaper publication of "Extract of Standalone Unaudited Financial Results for the quarter and nine months ended 31st December, 2022 published in The Financial Express (English) and Namasthe Telangana (Telugu) newspapers on 22nd February, 2023.

Kindly take the updated intimation on your records.

Thanking you,

For **UDAY JEWELLERY INDUSTRIES LIMITED**

RITESH KUMAR SANGHI
Digitally signed by RITESH KUMAR SANGHI
Date: 2023.02.22 10:15:50 +05'30'

(RITESH KUMAR SANGHI)
Managing Director
DIN: 00628033

Encl: As Above

Uday Jewellery Industries Limited
manufacturers • exporters • distributors

Regd Off :3-6-291/4/A, 1st Floor, Hyderguda, Hyderabad-500029
Tel: + 91- 40-4853 8411, E-mail : info@udayjewellery.com; Website : www.udayjewellery.com

Omega Seiki to set up facility in Bangladesh

PRESS TRUST OF INDIA
Mumbai, February 21

EV MAKER OMEGA Seiki Mobility (OSM) will set up a manufacturing facility in Bangladesh for its M1KA brand of e-trucks besides their distribution in a joint venture with Brandwin Group, at an investment of $10 million.

The proposed facility will cater to the domestic market of Bangladesh as well as its exports requirements and will be functional by as early as 2024, initially with the assembly of completely knocked down kits of M1KA trucks, including 1-3 tonne capacity trucks.

SpiceJet board to consider raising fresh funds on Feb 24

PRESS TRUST OF INDIA
New Delhi, February 21

SPICEJET ON TUESDAY said its board will meet on Friday to consider options to raise funds as well as to convert certain outstanding liabilities into equity shares of the company.

The no-frills airline, which has been grappling with multiple headwinds, including legal woes, is looking to raise fresh capital through issuance of eligible securities to qualified institutional buyers.

Besides, the carrier plans to issue equity shares on preferential basis consequent upon conversion of outstanding liabilities into equity shares of the company, subject to applicable regulatory approvals, according to a filing to the BSE.

Both plans will be taken up by the board of directors during its meeting which has been scheduled for February 24.

ON THE CAPITAL RUNWAY

- The no-frills airline, grappling with multiple headwinds, including legal woes, is looking to raise fresh capital through issuance of eligible securities to qualified institutional buyers
- The carrier also plans to issue equity shares on preferential basis consequent upon conversion of outstanding liabilities into equity shares of the company

Specific details about the proposals could not be immediately ascertained.

In December last year, SpiceJet chairman and managing director Ajay Singh told the shareholders that the company is engaged with investment bankers to raise up to $200 million in order to achieve its future plans.

He had also said the increase in the Emergency Credit Line Guarantee Scheme (ECLGS) to ₹1,500 crore will go a long way in providing the much-needed stability to the sector.

"The infusion of additional funds will help SpiceJet normalise its obligations, unground its fleet and induct new planes into our fleet...we have also completed a series of settlements with most of our major partners including manufacturers and lessors setting the stage for our seamless growth and expansion," he had said.

On Tuesday, shares of the SpiceJet airline declined nearly 2 %to ₹37.60 a piece in the afternoon trade on the BSE.

Data centre capacity to jump sixfold in six years: Icra

FE BUREAU
New Delhi, February 21

AROUND 4,900-5,000 MW of data centre capacity, involving investments of around ₹1.5 trillion, are likely to be added in the next six years, according to Icra. This is a six-fold increase from the current capacities. Data localisation and data explosion are leading to data centre revolution in India.

To cater to the increasing demand, Indian corporates like the Hiranandani Group, the Adani Group and Reliance Industries; foreign investors like Blackstone, CapitaLand, Princeton Digital Group; captive consumers like Amazon, and Microsoft have started investing in Indian data centre market. Along with them, existing players like NTT, CtrlS, Nxtra, STT India are also expanding their capacities.

"The key triggers for digital explosion in India are the increasing internet and mobile penetration, the government's thrust on e-governance/digital India, adoption of new technologies (cloud computing, IoT, 5G, etc), growing user base for social media, gaming, e-commerce and OTT platforms. This, coupled with favourable regulatory policies like the draft Digital Data Protection Bill 2022, providing infrastructure status to data centres, special incentives from central and state governments like land at subsidised cost, power subsidies, exemptions on stamp duty, discounts on usage of renewable energy and procurement of IT components made locally, and other concessions are expected to boost investments in the country," said Anupama Reddy, vice president and co-group head, Icra.

Mumbai, Hyderabad and NCR will account for 70-75% of the installed data centre capacity. Data centre players are also expected to invest in green power.

ACME, Japan's IHI to explore green hydrogen opportunities

FE BUREAU
Bengaluru, February 21

ACME GROUP, A diversified renewable energy company, and IHI Corporation, a comprehensive heavy-industry manufacturer in Japan, on Tuesday announced the signing of a memorandum of understanding (MoU) to jointly explore the potential business opportunities of green hydrogen.

The two companies said they will study and evaluate potential projects with respect to collaboration opportunities across the green hydrogen and ammonia value chain, including production, handling, transportation, distribution, and power generation. The MoU will allow IHI to participate as an investor or take offtake in ACME's projects in Oman, India, USA or Egypt. Both the companies will also explore opportunities to jointly offer a complete integrated solution to customers from green ammonia supply, bunkering and products or solutions for various applications.

Manoj K Upadhyay, founder and chairman, ACME Group, said, "We will together to explore opportunities across green hydrogen and ammonia value chain, including production, handling, transportation, distribution, and power generation."

Battery PLI: ₹33k cr needed to achieve production target

SALMAN SH
Bengaluru, February 21

INDIA NEEDS INVESTMENTS worth ₹33,750 crore to achieve the PLI target of setting up 50 GWh of lithium-ion cell and battery manufacturing plants, according to an independent study released on Tuesday by the Council on Energy, Environment and Water (CEEW).

The country requires up to 903 GWh of energy storage to decarbonise its mobility and power sectors by 2030, and lithium-ion batteries will meet the majority of this demand. Earlier this month, the government announced that it had established lithium inferred resources of 5.9 MT in the Reasi district of Jammu and Kashmir.

The CEEW study calculates the material and financial requirements and offers a blueprint for the domestic strategy as India's demand is expected to increase significantly. The analysis is based on the minimum manufacturing plant capacity allocated under the PLI scheme — 5 GWh. These plants will also be energy-intensive — requiring

250 GWh of power annually for a 5 GWh plant — and require cheap and reliable power supply.

"This year's Budget has shown India's interest in addressing these challenges by eliminating duties on battery manufacturing equipment and providing viability gap funding for battery projects. To scale up domestic lithium-ion manufacturing, India should step up R&D investments, focus on battery cell component manufacturing, reduce material costs, and support recycling to reduce the need for new materials," said Rishabh Jain, senior programme lead, CEEW.

To fulfill the overall battery demand, India will need 969-1,452 kilotonnes of anode, cathode and electrolyte material (the components for a battery) between 2022 and 2030. This requires the country to prioritise other energy storage technologies as well. The study estimates that new battery manufacturing facilities have a minimum capacity of 5 GWh. The total cost, including land acquisition, factory floor space, warehousing, and connecting utilities, could lie between ₹2,437-3,375 crore) for each 5 GWh facility. Furthermore, these factories will be energy-intensive, with a 5 GWh production facility consuming about 250 GWh (250 MU) annually.

The CEEW study also recommends focusing on the strategic sourcing of critical minerals and pushing for research, development and demonstration in all technologies to retain competitiveness. At the same time, reducing the cost of manufacturing batteries by innovating and updating manufacturing processes, and making policy changes to lower the cost of cell components are important.

హైదరాబాద్‌లో ఆధునిక ఆయుధాల తయారీ

కారకల్ ఇంటర్నేషనల్ సంస్థతో ఒప్పందం చేసుకుంటున్న ఐకామ్ సంస్థ ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): భారతదేశ రక్షణ అవసరాల చరిత్రలో మరో అధ్యాయం మొదలైంది. హైదరాబాద్ కేంద్రంగా అధునాతన చిన్నతరహా ఆయుధాల ఉత్పత్తి కానున్నాయి. నగరానికి చెందిన ఐకామ్ సంస్థ రక్షణ, సైనిక దళాలకు అవసరమైన అధునాతన ఆయుధాల తయారీ, సరఫరాలో ప్రపంచస్థాయి పేరు ప్రఖ్యాతులున్న కారకల్ ఇంటర్నేషనల్ సంస్థతో సాంకేతికత బదిలీ ఒప్పందం కుదుర్చుకొన్నది. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ గ్రూప్ కంపెనీ అయిన ఐకామ్ సంస్థ భారతదేశ రక్షణ రంగానికి అవసరమైన ఆయుధాల తయారీలో భాగస్వామి. రక్షణరంగ ఆయుధాల తయారీ భాగస్వామ్యంలో మొదటిసారిగా టెక్నాలజీ బదిలీ కోసం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఈడీజీఈ భాగస్వామ్య సంస్థ కారకల్‌తో ఐకామ్ మంగళవారం 'భాగస్వామ్యం - లైసెన్సింగ్' ఒప్పందంపై సంతకం చేసింది. ఒప్పందంలో భాగంగా ఐకామ్ సంస్థ హైదరాబాద్ శివారులోని తమ యూనిట్‌లో కారకల్ టెక్నాలజీతో చిన్నపాటి ఆయుధాలను తయారు చేసి భారతీయ మార్కెట్ అవసరాలకు సరఫరా చేస్తుందని ఐకామ్ వర్గాలు తెలిపాయి. యూఏఈలోని అబుదాబిలో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ట్రై-సర్వీస్ డిఫెన్స్ ఎగ్జిబిషన్ ఐడీఈఎక్స్-2023లో ఈ మేరకు ఐకామ్-కారకల్ మధ్య ఒప్పంద సంతకాలు జరిగినట్టు వారు పేర్కొన్నారు.

> భారతీయ మార్కెట్లో సహకారం కోసం ఐకామ్‌తో ఈ వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాం. ఈ ఒప్పందం కారకల్ కీలక లక్ష్యాల సాధనకు దోహదపడుతుంది. ఇంజినీరింగ్, డిఫెన్స్‌తో సహా బహుళ రంగాలలో ఎండ్-టు-ఎండ్ పరిష్కారాలను అందించడంలో శక్తి సామర్థ్యాలు కలిగివున్న ఐకామ్ భాగస్వామ్యం కోసం ఎదురుచూస్తున్నాం. అధునాతన చిన్న ఆయుధాలను డిజైన్ చేసి తయారు చేయడంలో కారకల్ శక్తిసామర్థ్యాలు ప్రపంచ గుర్తింపు పొందాయి.

హైదరాబాద్ యూనిట్‌లో తయారుకానున్న ఆయుధాలు

కారకల్ టెక్నాలజీతో పూర్తిస్థాయి చిన్న ఆయుధాలు హైదరాబాద్‌లోని ఐకామ్‌లోనే తయారు కానున్నాయి. తాజా ఒప్పందంతో కారకాల్ ఈఎఫ్ పిస్టల్, ఆధునిక సీఎంపీ 9 సబ్ మెషిన్ గన్, సీఏఆర్ 814, సీఏఆర్ 816, సీఏఆర్ 817 టాక్టికల్ రైఫిల్స్, సీఏఆర్ 817 డీఎంఆర్ టాక్టికల్ స్నైపర్ రైఫిల్, కారకల్ సీఎస్ఆర్ 338, సీఎస్ఆర్ 308 బోల్ట్ యాక్షన్ స్నైపర్ రైఫిల్స్, సీఎస్ఏ 338 సెమీ ఆటోమేటిక్ స్నైపర్ రైఫిల్ తదితర ఆయుధాలన్నీ ఇకపై హైదరాబాద్‌లోని ఐకామ్ యూనిట్‌లో తయారు చేయనున్నారు. క్షిపణులు, వాటి ఉప-వ్యవస్థలు, కమ్యూనికేషన్స్, ఈడబ్ల్యూ సిస్టమ్స్, రాడార్లు, ఎలక్ట్రో-ఆప్టిక్స్, మిక్సర్స్, లాటరింగ్ మందుగుండు సామగ్రి, షెల్టర్స్, డ్రోన్, కౌంటర్-డ్రోన్ సిస్టమ్స్‌లను తయారు చేసే అతిపెద్ద కంపెనీలలో ఐకామ్ ఒకటి.

చిన్న ఆయుధాల తయారీలో గ్లోబల్ లీడర్ 'కారకల్'

కారకల్ సంస్థ ప్రధాన కార్యాలయం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుదాబిలో ఉన్నది. పోలీసులు, సైనిక అవసరాల కోసం వివిధ రకాల చిన్న ఆయుధాలను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తున్నది. ఇది ఈడీజీఈ గ్రూప్ అనుబంధ సంస్థ. ఈ గ్రూప్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సైనిక ఆయుధాల తయారీతోపాటు, సంబంధిత సాంకేతికతలను అందిస్తున్నది. 2007లో స్థాపించిన కారకల్ సంస్థ ప్రఖ్యాతమైన చిన్న ఆయుధాల తయారీలో గ్లోబల్ లీడర్‌గా ఉన్నది.

రెండు దశాబ్దాలుగా రక్షణ పరికరాల ఉత్పత్తిలో ఐకామ్

ఐకామ్.. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ గ్రూప్(ఎంఈఐఎల్) కంపెని. ఐకామ్ టెలీ లిమిటెడ్, హైదరాబాద్ శివారులో 110 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలుగల తయారీ కేంద్రాన్ని కలిగివున్నది. 1989లో స్థాపించిన ఈ సంస్థ ఇంజనీరింగ్, రక్షణ పరికరాల తయారీలో అగ్రగామి. డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, పవర్, రోడ్లు, ఆయిల్ అండ్ గ్యాస్, టెలికాం తదితర రంగాల్లో ఐకామ్ కీలక సంస్థ. గత 25 సంవత్సరాలుగా భారతీయ రక్షణ పరిశ్రమ కోసం ఉత్పత్తులను అభివృద్ధి చేయడంతో పాటు, తయారు చేస్తున్నది.

> భారత రక్షణ పరిశ్రమ సార్వభౌమత్వ అభివృద్ధిలో ఈ సాంకేతిక ఒప్పందం కొత్త అధ్యాయం. భారత రక్షణ రంగాన్ని స్వయం సమృద్ధం చేయడానికి, దేశ రక్షణ అవసరాలు తీర్చడానికి కారకల్ టెక్నాలజీ ఒప్పందం ఎంతో దోహదపడుతుంది. దేశ రక్షణ అవసరాలకు అనుగుణంగా ఆయుధాల సరఫరాలో అడ్డంకులను అధిగమించేందుకు భారత ప్రభుత్వం చూపిన శ్రద్ధ, చొరవ ప్రశంసనీయం. ఆయుధాల తయారీకి ప్రైవేట్ రంగాన్ని అనుమతించి దశాబ్దాలపాటు రక్షణ పరికరాల తయారీలో స్వదేశీకరణకు భారత ప్రభుత్వం ఎంతో దోహదపడింది. చిన్న ఆయుధాల ఉత్పత్తిలోకి ప్రవేశించటం ఐకామ్‌కు గర్వకారణం.

ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న డబ్ల్యూహెచ్‌వో సభ్యదేశాల ప్రతినిధులు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 21: ఆగ్నేయాసియా ప్రాంతంలో రోజురోజుకూ పెరుగుతున్న కంటి సమస్యలను గుర్తించడంతోపాటు అంధత్వ నివారణకు సమగ్రమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) రీజినల్ డైరెక్టర్ డాక్టర్ పూనమ్ ఖేత్రపాల్‌సింగ్ చెప్పారు. బంజారాహిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆడిటోరియంలో మంగళవారం 'ఇంటిగ్రేటెడ్ పీపుల్-సెంటర్డ్ ఐ కేర్' అంశంపై నిర్వహించిన డబ్ల్యూహెచ్‌వో సభ్యదేశాల ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా దృష్టిలోపం, అంధత్వంతో జీవిస్తున్న 200 కోట్ల పైచిలుకు మందిలో దాదాపు 30 శాతం ఆగ్నేయాసియా ప్రాంతంలోనే ఉన్నారని తెలిపారు. వీరిలో దాదాపు సగానికిపైగా దృష్టిలోపాలు సరిచేయగలిగేవే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై సదస్సులో చర్చిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో ఎల్‌వీపీఈఐ పబ్లిక్ హెల్త్ నెట్‌వర్క్ డైరెక్టర్ రోహిత్ ఖన్నా, వ్యవస్థాపకుడు గుళ్లపల్లి ఎన్ రావు, ప్రతినిధులు పాల్గొన్నారు.

దుబాయ్, ఫిబ్రవరి 21: రచయిత సల్మాన్ రష్దీపై దాడికి పాల్పడిన వ్యక్తికి ఇరాన్‌కు చెందిన ఓ ఫౌండేషన్ నజరానా ప్రకటించింది. అతడికి వెయ్యి చదరపు మీటర్ల వ్యవసాయ భూమిని ఇవ్వనున్నట్టు ఫౌండేషన్ కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్ జరెయి తెలిపారు. రష్దీ కన్ను, చేయి కోల్పోయేలా చేసిన సదరు అమెరికా యువకుడు.. ముస్లింలను సంతోషపెట్టారని, అతడి సాహసానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ప్రకటించారు. గత ఏడాది ఆగస్టులో న్యూయార్క్‌లోని ఓ సాహితీ కార్యక్రమంలో పాల్గొన్న సల్మాన్ రష్దీపై ఓ అమెరికన్ ముస్లిం యువకుడు(24) దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో సల్మాన్ రిష్దీ ఓ కన్ను కోల్పోవడంతో పాటు ఒక చేయి పని చేయడం లేదు.

యాదగిరిగుట్ట ఆలయ ముఖమండపంలో మంగళవారం శుద్ధజలాలకు పూజలు నిర్వహిస్తున్న ఉప ప్రధానార్చకుడు కాండూరి వెంకటాచార్యులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 21: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక, నవాహ్నిక బ్రహ్మోత్సవాలకు మంగళవారం వైభవంగా అంకురార్పణ జరిగింది. స్వయంభూ ప్రధానాలయంలో ఉదయం 10 గంటలకు నారసింహుడి ఆజ్ఞతో ఉత్సవాలకు అర్చక బృందం శ్రీకారం చుట్టింది. ప్రభాత వేళ నిత్యపూజ కైంకర్యాల అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారం, వజ్ర వైడూర్యాలు, వివిధ రకాల పూలతో అలంకరించి ప్రధానాలయ ముఖమండపంలో వేంచేపు చేశారు. ప్రధానాలయ పునఃప్రారంభం అనంతరం తొలిసారిగా జరిగే బ్రహ్మోత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగాలని, లోకాలకు శుభాలు కలుగాలని వేద మంత్రాలను పఠిస్తూ పాంచరాత్రగమశాస్త్ర రీతిలో విశ్వక్సేనారాధన చేశారు. స్వస్తిపుణ్యాహవాచనంలో భాగంగా శుద్ధ జలాలతో స్వామివారి ప్రధానాలయం, గర్భాలయం, ఆలయ మాడవీధులు, ప్రాకార మండపాలలో సంప్రోక్షణ గావించారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా భూదాన్ పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం తయారుచేసిన పట్టువస్త్రాలను ఉత్సవమూర్తులకు సమర్పించారు. బుధవారం అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, భేరీపూజ, దేవతాహ్వానం, హవనం కార్యక్రమాలు చేపట్టనున్నారు. వేడుకల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఎన్ గీత, ఆలయ ప్రధానార్చకుడు నల్లన్‌ధీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు పాల్గొన్నారు.

అగ్రికెనాన్.. పశుపక్ష్యాదులు పరార్

ఆదిలాబాద్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని జొన్న చేనులో ఏర్పాటు చేసిన అగ్రికెనాన్ పరికరం

ఆదిలాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలితంగా ఆదిలాబాద్ జిల్లాలో యేటా సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. వానాకాలంలో పత్తి, కంది, సోయాబీన్.. యాసంగిలో శనగ, జొన్న, గోధుమ, పల్లి పంటలను సాగు చేస్తున్నారు. అయితే.. ఆదిలాబాద్ జిల్లాలో అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉండడం, పొలాలకు సమీపంలో అడవులు ఉండడంతో పంటలకు పక్షులు, అడవి పందుల బెడద అధికంగా ఉన్నది. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను.. చేతికొచ్చే దశలో పక్షులు, కోతులు, అడవి పందులు నాశనం చేస్తున్నాయి. గుంపులు, గుంపులుగా చేలలోకి వచ్చి పంటలను తినేస్తున్నాయి. అడవిపందుల కారణంగా 20 నుంచి 30 శాతం పంటను రైతులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు పంటలను రక్షించుకునేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు చర్యలు చేపట్టారు. పొలాల్లో పక్షులు, అడవి పందులను బెదరగొట్టడానికి అగ్రికెనాన్ అనే పరికరాన్ని ఆవిష్కరించి అందుబాటులోకి తీసుకొచ్చారు.

రైతులకు ప్రయోజనం

ఆదిలాబాద్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు జొన్న చేనులో అగ్రికెనాన్ పరికరాన్ని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశారు. ఈ పరికరం సత్ఫలితాలు ఇవ్వడంతో రైతులకు ఇది ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. వంటగ్యాస్‌తో పనిచేసే ఈ పరికరం ధర రూ.45 వేలు. అగ్రికెనాన్ పరికరాన్ని చేలలో ఒక చోట అమర్చుతారు. ఫిక్స్ చేసిన తర్వాత మనుషులు ఎవరూ లేకుండా ఆటోమేటిక్‌గా పనిచేస్తుంది. ప్రతి ఐదు నిమిషాలకోసారి పెద్ద శబ్దం చేస్తుంది. 119 డెసిబెల్ శబ్దం వెలువడటంతో పక్షులు, అడవిపందులు, కోతులు భయంతో చేలలోకి రావు. వంటగ్యాస్ ఉపయోగిస్తుండడంతో వాటికి ఎలాంటి హానీ ఉండదు. ఐదు కిలోల సిలిండర్‌ను పది వేల శబ్దాలు వచ్చే వరకు వినియోగించవచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

> ఆదిలాబాద్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన అగ్రికెనాన్ పరికరం మంచి ఫలితాలు ఇస్తున్నది. జొన్న చేలో పరికరాన్ని పెట్టి ప్రయోగాత్మకంగా పరిశీలించాం. శబ్దం కారణంగా పక్షులు, అడవిపందులు చేనులోకి రాలేదు. రైతులకు ఈ పరికరం గురించి అవగాహన కల్పిస్తాం. చేలలోకి పగలు పక్షులు, రాత్రిళ్లు అడవి పందులు రాకుండా ఉపయోగపడుతుంది.

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 21: కాకతీయ విశ్వవిద్యాలయాన్ని ప్రతిష్ఠాత్మక బ్రిటిష్ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రమేశ్ అధ్యక్షతన వివిధ విభాగాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. అకడమిక్ అంశాల్లో భాగంగా డిగ్రీ ప్రోగ్రాములపై కేయూ పక్షాన ప్రొఫెసర్లు కే రాజిరెడ్డి, కే విజయబాబు, బీ సురేష్‌లాల్ చర్చించారు. డిగ్రీ స్థాయి పాఠ్య ప్రణాళికల్లో వస్తున్న ధోరణులను, మార్పులను ఆయా విభాగాల వారీగా చర్చించారు. విశ్వవిద్యాలయ పరిశోధనల సామర్థ్యాలు, విజయాలపై ప్రొఫెసర్లు ఏ సదానందం, శ్రీనివాసులు, గార్లపాటి అచ్చయ్య వివరించారు. అధ్యాపకులు అడిగిన సందేహాలను అబిర్స్విత్, బంగోర్ యూనివర్సిటీల వీసీలు ప్రొఫెసర్ టీం వుడ్స్, నికోలా క్యాలావ్, అధికారులు బెవ్ హెర్రింగ్, డాక్టర్ ఏమో ఈయోలు నివృత్తి చేశారు. అవగాహనా ఒప్పందాలపైనా సానుకూల చర్చ జరిగినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టీ శ్రీనివాసరావు, వివిధ విభాగాల ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కేయూలో బ్రిటీష్ విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో వీసీ రమేశ్